# 2nd Foreign Office Consultations between India and Mozambique

July 04, 2022

# భారత్ మరియు మొజాంబిక్ మధ్య రెండవ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

జూలై 04, 2022

1. భారత్ మరియు మొజాంబిక్ మధ్య 2వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు (ఎఫ్ఓసి), 2022 జూలై 4న న్యూఢిల్లీలో జరిగాయి. భారతీయ పక్షానికి జాయింట్ సెక్రటరీ (తూర్పు & దక్షిణ ఆఫ్రికా) శ్రీ పునీత్ ఆర్. కుండల్ నేతృత్వం వహించారు అలాగే మొజాంబిక్ పక్షానికి మొజాంబిక్ విదేశీ వ్యవహారాలు మరియు సహకార మంత్రిత్వ శాఖలోని ఆసియా, ఓషియానియా డైరెక్టర్ శ్రీ ఇస్మాయిల్ వాలిగీ సారథ్యం వహించారు.

2. ఈ ఎఫ్ఓసి సందర్భంగా, ఇరు దేశాల ప్రతినిధి బృందాలు రాజకీయ పర్యటనలు, అభివృద్ధి భాగస్వామ్య ప్రాజెక్టులు, రక్షణ మరియు భద్రతా సహకారం, వాణిజ్యం మరియు ఆర్థిక అంశాలు, దౌత్యపరమైన అంశాలు, అలాగే వ్యవసాయం, క్రీడలు, ఆరోగ్యం మొదలైన రంగాల్లో సహకారంతో కూడిన తమ బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించాయి. ప్రజా రాకపోకలు, అలాగే సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించుకోవడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి.

3. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సి)లో 2023-24 కాలవ్యవధికి సంబంధించి తాత్కాలిక సభ్య దేశంగా ఎన్నికైనందుకు గాను మొజాంబిక్‌ను భారతీయ పక్షం అభినందించింది. ఐక్యరాజ్యసమితి (యూఎన్)లో సహకారం, దక్షిణ ఆఫ్రికా అభివృద్ధి సహకారం (ఎస్ఏడీసీ) మరియు ఆఫ్రికా ఖండ స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం (ఏఎఫ్సీఎఫ్టీఏ)తో సహా ప్రపంచ పరిణామాలు ఇంకా ఉమ్మడి ఆసక్తి గల అంశాలపై వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

4. తమ భాగస్వామ్యాన్ని మరింత శక్తివంతంగా ఇంకా పరస్పర ప్రయోజనకరంగా చేసేందుకు ఉన్నత స్థాయి రాజకీయ పర్యటనలు అలాగే ఉమ్మడి సంస్థాగత యంత్రాంగాలకు సంబంధించిన సమావేశాలను క్రమం తప్పకుండా కొనసాగించేందుకు కూడా ఇరు పక్షాలు అంగీకరించాయి.

5. ఈ చర్చలు స్నేహపూర్వక మరియు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి. తదుపరి విడత సంప్రదింపులను పరస్పరం అనుకూలమైన తేదీల్లో మపుటోలో నిర్వహించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**
**జూలై 04, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.